ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM


మంగళవారం, జూన్ 30, 2026

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

# అంబర్‌పేట డివిజన్‌లో నడుస్తున్న 'సర్' ప్రక్రియ..

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 30:** అంబర్‌పేట డివిజన్‌లో నడుస్తున్న 'సర్' ప్రక్రియ ను మాజీ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ దగ్గరుండి పరిశీలించారు. న్యూ పటేల్ నగర్‌లో బీఎల్వో, బీఆర్ఎస్ పార్టీ బీఎల్ఏ లతో కలిసి ఓటర్లకు ఇంటింటికి తిరిగి ఎన్యుమరేషన్ ఫారాలను అందజేశారు. సందర్భంగా విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. జాతీయ ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 25 నుంచి జూలై 24 వరకు జరిగే ఈ స్పెషల్ రివిజన్ ప్రక్రియలో అర్హులైన ఓటర్లలో ఏ ఒక్కరి ఓటును తొలగించే అధికారం ఎవరికీ ఉండదని... కేవలం రెండు, మూడు ఓట్లు ఉన్నవాళ్లు, చనిపోయినవాళ్లు, ఊరు విడిచి వెళ్లిపోయిన వారి పేర్లను మాత్రమే లిస్టు నుంచి తీసేస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అంబర్‌పేట డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్, సీనియర్ నాయకులు లవంగు ఆంజనేయులు, రంగు సతీష్ గౌడ్, మహేష్ ముదిరాజ్, మధు ముదిరాజ్, విష్ణు తేజ, గట్టయ్య ఉన్నారు.





ఎల్లుండి 2న తెలంగాణ కేబినెట్ అత్యవసర భేటీ 2



భారత సైన్యానికి కొత్త బాస్.. 31వ ఆర్మీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించిన జనరల్ ధీరజ్ సేథ్! 2



కేంద్ర కార్యదర్శులతో ప్రధాని మోదీ హై-లెవెల్ మీటింగ్ 2



వ్యూస్ పిచ్చి ముదిరింది.. కూతురితోని తండ్రి చిల్లర వేషాలు! 3

# పంచడం సరే.. నింపడం ఎట్లా..?

- ఓటర్ల ఒడబోత వట్టిగానే లేదు..
- ఫారాల భర్తీ ఆగమాగం!
- చదువుకున్నోళ్లకు సైతం చెమటలు..
- 2002 లిస్టు కోసం జనం వెతుకులాట!
- 24 ఏండ్ల కిందటి ముచ్చట్లు అడిగితే ఎట్లెరుకైతది?
- 'సర్' సర్వేతోని బీఎల్‌వోలకూ తప్పని తిప్పలు!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 30:** రాష్ట్రంలో దొంగ ఓట్లను ఏరేసి, చనిపోయినోళ్ల పేర్లను తీసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం తెచ్చిన 'సర్' సర్వే ఓటర్ల పాలిట పెద్ద పరీక్షగా మారింది. అధికారులు ఇండ్లకొచ్చి ఎన్యూమరేషన్ ఫారాలు పంచడమైతే పంచుతున్నారు.. కానీ వాటిని నింపడం ఎట్లా అని జనం తలలు పట్టుకుంటున్నారు. చదువుకున్నోళ్లు సైతం ఫారాలు నింపలేక ఇతరుల సాయం కోసం దిక్కులు చూడాల్సిన పరిస్థితి వచ్చింది. మరో 24 రోజుల్లో ఈ ప్రక్రియ మొత్తం పూర్తి చేయడం నల్లేరుపై నడక కాదనేది క్షేత్రస్థాయి పరిస్థితులను చూస్తే అర్థమవుతోంది.

**24 ఏండ్ల కిందటి ముచ్చట.. జనం గుండెల్లో గుబులు!**

ఈ సర్వే ఫారంలో మొదటి కాలంలోనే 2002 నాటి ఓటరు వివరాలు తప్పనిసరిగా రాయాలని పెట్టడంతోనే అసలు లొల్లి మొదలైంది. పాతికేండ్ల కిందటి ఓటరు సంఖ్య, ఐడీ కార్డు నంబర్, సీరియల్ నంబర్, పోలింగ్ స్టేషన్ వివరాలు ఇప్పుడు ఎక్కడికెళ్లి తేవాలని ఓటర్లు ఆందోళన చెందుతున్నారు.

**పునర్విభజన తెచ్చిన తిప్పలు:**

2009లో నియోజకవర్గాల పునర్విభజన జరగడం వల్ల అప్పట్లో ఒక నియోజకవర్గంలో ఉన్న ఓటర్లు, ఇప్పుడు వేరే నియోజకవర్గాల్లోకి మారారు. దీనితో 2002 నాటి వివరాలను వెతకడం మరింత జఠిలంగా మారింది.

ఫారాలు అందుకున్న జనం.. ఒకవేళ పాత వివరాలు సరిగ్గా నింపకపోతే ఇప్పుడున్న ఓటు హక్కు ఎక్కడ గాలికి పోతుందోనని గుబులు పడుతున్నారు.

**నత్తనడకన సర్వే.. అంబర్‌పేటలోనే ఇట్ల ఉంటే ఎట్లా?**

ఈ తిప్పల వల్ల 'సర్' సర్వే నత్తనడకన సాగుతోంది. ఉదాహరణకు అంబర్‌పేట నియోజకవర్గంలో ఇప్పటివరకు దాదాపు 26 శాతం మందికి ఫారాలు పంపిణీ చేశారు. వాటిలో డిజిటలైజేషన్ అయినవి చూస్తే చాలా తక్కువ శాతమే ఉంది. దీన్ని బట్టి ఓటర్లు ఫారాలు నింపేందుకు ఎన్ని కష్టాలు పడుతున్నారో అర్థం చేసుకోవచ్చు.



బాగ్‌అంబర్ పేటలో ఎన్యూమరేషన్ ఫారాలు నింపుతున్న బీఆర్ఎస్ నేత మోర శ్రీరాములు ముదిరాజ్ టీం


**ఫోన్లల్ల వెతుకులాట.. బీఎల్‌వోల తలప్రాణం తోకకు!**

సర్వే చేస్తున్న బీఎల్‌వోల పరిస్థితి మరీ ఘోరంగా తయారైంది. వాళ్ల దగ్గర పాత 2002 ఓటర్ల లిస్టు కేవలం 'పీడీఎఫ్' రూపంలో మొబైల్‌లోనే ఉంది. స్మార్ట్ ఫోన్లు వాడటం రాని ముసలోళ్లకు, నిరక్షరాస్యులకు ఆ ఫోన్లల్ల చూపిస్తూ వివరాలు చెప్పడం బీఎల్‌వోలకు పెద్ద తలకాయ నొప్పిగా మారింది. "ఇప్పుడు ఓటు ఉంటే సరిపోదా? 2002 లిస్టులో పేరు లేకపోతే మా ఓటు తీస్తారా?" అని జనం అడుగుతున్న ప్రశ్నలకు సమాధానాలు చెప్పడానికే టైమంతా అయిపోతోంది. ఒక్కో ఇంటి దగ్గర గంటకు పైగా సమయం పడుతుండటంతో, ఒక్కో బీఎల్‌వో వారికి కేటాయించిన 120 మంది ఓటర్ల దగ్గరికి వెళ్లి ఫారాలు పంచడం, మళ్లీ వాటిని వసూలు చేయడం గగనంగా మారింది.

## 'సర్'ల పేరు లేకున్నా ఓటేయొచ్చు... ఆగం కాకుర్రి...

"ఎన్యూమరేషన్ ఫారాలు చేతికి అందనంత మాత్రాన మీ ఓటు హక్కు గాలికి పోయినట్లు కాదు. 'సర్-2026' ముచ్చట ముగియగానే.. ఓటు లేనోళ్లు మళ్లా ఓటరుగా పేరు నమోదు చేసుకోవచ్చు. దీని గురించి ఎవరి గుండెలు బాదుకోవాల్సిన పని లేదు, అస్సలు ఆందోళన చెందొద్దు. ప్రస్తుత జనవరి-2026 నాటి ఓటర్ల లిస్టులో ఎవరి పేర్లయితే ఉన్నాయో.. వాళ్లకు మాత్రమే ఈ ఎన్యూమరేషన్ ఫారాలు అందుతాయి. ఒకవేళ ఇప్పుడు ఓటర్ల జాబితా లో లేని వ్యక్తులు ఆగస్టు 1 తర్వాత ఫారం-6 నింపి ఓటరుగా నమోదు కావొచ్చు..

**- మారుతీ దివాకర్, ఈఆర్వో, అంబర్‌పేట**





# బడి పిల్లలంతా ఒక్కటే..

**తులసిరాంనగర్ సర్కారు బడిల వాటర్ బాటిళ్ల పంపిణీ!**

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 30:** ఫెవికాల్ ఛాంపియన్ క్లబ్ గోల్నాక-1 ఆధ్వర్యంలో తులసిరాంనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల బడి పిల్లలకు వాటర్ బాటిళ్లను పంచారు. క్లబ్ ప్రెసిడెంట్ పులిమామిడి శ్రీహరి చారి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ.. సర్కారు బడికి వచ్చే పేద, మధ్యతరగతి పిల్లల్లో ఎలాంటి భేదభావం ఉండదని, అందరూ సమానమే అనే ఉద్దేశంతో అందరికీ ఒకే రకమైన వాటర్ బాటిళ్లు ఇచ్చామని చెప్పారు. క్లబ్ చేసిన ఈ మంచి పనికి పిల్లలు, వాళ్ల తల్లిదండ్రులు, టీచర్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ పిడిలైట్ కంపెనీ రీజినల్ ఇంచార్జ్ అజయ్ ఠాకూర్, ఇంచార్జిసాగర్, మహేష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు సురేష్ గౌడ్, అంజయ్య చారి, దేవేందర్, ప్రభాకర్ హాజరైన సభ్యులను మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ ముచ్చటలో క్లబ్ ప్రధాన కార్యదర్శి గొట్టాల వినోద్ కుమార్ చారి, కోశాధికారి పోలోజు వేణుగోపాల్ చారి, సంయుక్త కార్యదర్శి గోవిందార్ల కుమార్ చారి, క్లబ్-2 ప్రెసిడెంట్ మేడ్చల్ సంపత్ కుమార్ చారి, పిల్లలుట్ల రవీందర్ చారి, లక్ష్మణ్ చారి, వేణు చారి, మురళి చారి, యాదగిరి చారి, రాజు చారి, కృష్ణమాచారి ఉన్నారు.




# కాచిగూడ డిపోల రిటైరైన నౌకర్లకు ఘనంగా వీడ్కోలు..

**దోస్తులను సన్మానించిన ఎంప్లాయిస్ యూనియన్!**

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 30:** కాచిగూడ ఆర్టీసీ డిపోల ఇన్నేండ్లు నమ్మకంగా నౌకరీ చేసి, పదవీ విరమణ పొందిన దోస్తులకు ఎంప్లాయిస్ యూనియన్ కమిటీ లీడర్లు ఘనంగా సన్మానం చేసి శభాష్ అనిపించుకున్నారు. డిపోల ఏడసీలుగా పనిచేసిన ఎం.శ్రీనివాస్, కేసీ శేఖర్, ఎం.రఘునాథ్‌లతో పాటు.. స్టీరింగ్ పట్టి బస్సులను పైలంగా నడిపిన డ్రైవర్ హనుమంతు, కేపీ నాయక్‌లు రిటైర్ కావడంతో డిపోల ఒక్కటే సంబురం చేశారు. ఇన్నేండ్లు కండ్ల ముందే తిరిగి, ఇగ ఇండ్ల పొంటి రెస్ట్ తీసుకుంటారని అనుకునేసరికి అందరి మనసులు కాస్త బరువెక్కినా.. వాళ్ల తదుపరి జీవితం సుఖంగా సాగాలని కోరుకుంటూ ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ ముచ్చటకు కాచిగూడ ఆర్టీసీ డిపో మేనేజర్ సిహెచ్. వెంకటేశ్వర్లు వచ్చి, రిటైరైన ఉద్యోగులను శాలువాలు కప్పి, పూలదండలేసి మస్తుగ గౌరవించారు. ఆర్టీసీ వీళ్ల సేవలను యా సంస్థ చేసుకుంది. తమ తోటి కార్మికులకు వీడ్కోలు పలికేందుకు ఎంప్లాయిస్ యూనియన్ లీడర్లు రాజయ్య, వీరస్వామి, వెంకటేశ్, రవీందర్ రాజు, జిజే గౌడ్, శ్రీనివాస్ నాయక్, రవికుమార్, అంజయ్య, విశ్వనాథ్‌లతో పాటు పలువురు కార్మికులు హాజరైన పెద్దసంఖ్యలో కార్యక్రమం విజయవంతం చేసిండ్రు..

# 'సర్'ను సక్సెస్ చేయుర్రి

**- బీఆర్ఎస్ నేత దూసరి శ్రీనివాస్ గౌడ్**

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 30:** కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' నియోజకవర్గంలో విజయవంతంగా నిర్వహించాలని నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నేత దూసరి శ్రీనివాస్‌గౌడ్ ప్రజలకు సూచించారు. అంబర్‌పేటలో జరుగుతున్న ఓటర్ల సర్వే, ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా దూసరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రతి ఓటరు బాధ్యతగా ఈ 'సర్' కార్యక్రమంలో పాల్గొని తమ ఓటు పత్రాలను, వివరాలను ఒకసారి పరిశీలించాలని సూచించారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా, పారదర్శకంగా ఉండేందుకే ఎన్నికల సంఘం ఈ కీలక నిర్ణయం తీసుకుందని చెప్పారు. చాలా ఏండ్ల తర్వాత జరుగుతున్న ఓటర్ల ప్రక్షాళన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ తమ ఇంటికి వచ్చే అధికారులకు సహకరించి, ఫారాలను సకాలంలో నింపి ఇవ్వాలని కోరారు.





# ఫీవర్ హాస్పిటల్ కొత్త వార్డులతో నల్లకుంట జనానికి తిప్పలు..

**ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు కాలనీవాసుల మొర!**

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 30:** నల్లకుంట ఫీవర్ హాస్పిటల్ ఆవరణల కడుతున్న కొత్త వార్డుల నిర్మాణం చుట్టుపక్కల ఉండే జనానికి పెద్ద తలనొప్పిగా మారింది. ఆసుపత్రి కడుతున్న కొత్త వార్డులు తమ ఇండ్లకు మస్తు దగ్గరగా ఉండటంతో నల్లకుంట కాలనీవాసులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. దీనివల్ల ఇండ్లల్లో ఉండే ముసలివాళ్లు, చిన్నపిల్లలు ఎప్పుడు ఏ రోగం అంటుకుంటుందో ఆగమని, భయపడుతున్నారని 'నల్లకుంట వెల్ఫేర్ అసోసియేషన్' సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పౌర సమస్యలపై అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ వెంటనే జోక్యం చేసుకొని తమను ఆదుకోవాలని కాలనీవాసులు ఒక వినతి పత్రాన్ని అందజేశారు.



# సీఈ కాలనీల ఓటర్ల లిస్టు సర్వే ముమ్మరం..

**అర్హులందరికీ ఓటు హక్కు: పద్మ వెంకట్ రెడ్డి**

**ఇయ్యాల్టిన్యూస్, అంబర్‌పేట, జూన్ 30:** బాగ్ అంబర్‌పేటడివిజన్ సెంట్రల్ ఎక్సైజ్ కాలనీలోని బూత్ నంబర్ 46, 47లో ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే కార్యక్రమం జోరుగా సాగింది. ఈ సర్వేలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకట రెడ్డి, మాజీ కార్పొరేటర్ బి. పద్మ వెంకట్ రెడ్డి పాల్గొని అధికారులలతో కలసి ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా ఈ సమగ్ర సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఓటర్ల జాబితాలో తప్పులను సవరించడం, కొత్త ఓటర్ల పేర్లను ఎక్కించడం, చనిపోయిన వారి పేర్లను తీసేయడం లాంటివి చేస్తారని. కాలనీ వాళ్లంతా ఈ సౌకర్యాన్ని వాడుకొని తమ ఓట్లను సరి చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ సెక్రటరీ వెంకట్రావు, బీఎల్వోలు అరుణ్, మహేష్ ఉన్నారు.

# ఓటు పోకుండా చూసుకోండి.. ఎన్యుమరేషన్ ఫామ్స్ తప్పక ఇయ్యుర్రి

**- ఏడెల్లి అజయ్ కుమార్**

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 30:** జాతీయ ఎన్నికల కమీషన్ నడిపిస్తున్న ఎస్ ఐ ఆర్ ప్రోగ్రాంలో భాగంగా బాగ్ అంబర్‌పేట డివిజన్ పోలింగ్ బూత్ నంబర్ 146ల ఇంటింటి సర్వే. బి.ఎల్.ఓ బానోత్ రవి కుమార్‌తో కలిసి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి, అంబర్‌పేట నియోజకవర్గం బి.ఎల్.ఏ ఏడెల్లి అజయ్ కుమార్ ఇంటింటికి తిరిగి ఎన్యుమరేషన్ ఫామ్‌లను అందజేశారు.

ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరి పేరు ఓటర్ లిస్టులో ఉండేందుకే ఈ తిప్పలని చెప్పారు. అధికారులు ఇంటింటికి వచ్చి ఇస్తున్న ఎన్యుమరేషన్ ఫామ్‌లను.. ఇప్పుడున్న ఓటర్ లిస్టుతో పాటు 2002 ఓటర్ లిస్టుతో లింక్ చేసి, తప్పుల్లేకుండా నింపాలన్నారు. టైం ప్రకారం వాటిని మల్లా అధికారులకు అప్పగించాలని. ఒకవేళ ఈ ఫామ్ గనుక ఇయ్యకపోతే ఓటు హక్కు పూర్తిగా పోయే ప్రమాదం ఉందని. ఓటర్లందరూ తమను బాధ్యతగా గుర్తించి, ఓటర్ల జాబితా ప్రక్షాళనకు సహకరించాలని, ఓటును కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.ఎల్.ఏ గడ్డం భాస్కర్ గౌడ్ తో పాటు ఇతరులు ఉన్నారు.



# ఏఎస్ఐ భాస్కర్ అన్నకు హ్యాపీ రిటైర్మెంట్..

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 30:** కాచిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా పనిచేసి రిటైర్ అయిన జి. భాస్కర్ ను సీఐ వీరకౌశక్ టీం హృదయపూర్వక అభినందనలు తెలిపింది. డిపార్ట్‌మెంట్‌లో ఆయన చేసిన సేవను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. భాస్కర్ అన్న ఇన్నాళ్లూ ఎంతో అంకితభావంతో, నిజాయితీతో, బాధ్యతగా చేసిన సేవలు అందరికీ నిజంగా పెద్ద స్ఫూర్తి అని సీఐ వీరకౌశక్ అండ్ టీం కొనియాడింది. ఉద్యోగ బాధ్యతల నుంచి విరమణ పొందిన భాస్కర్ గారికి మున్ముందు కూడా మంచి ఆరోగ్యం, సుఖసంతోషాలు కలగాలని, ఆయన రిటైర్మెంట్ లైఫ్ ప్రశాంతంగా, ముచ్చటగా సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు కాచిగూడ ట్రాఫిక్ పోలీసులు ఆకాంక్షించారు.

**కాచిగూడ ట్రాఫిక్ సీఐ వీరకౌశక్ టీం శుభాకాంక్షలు!**



## స్టాక్ మార్కెట్లు డౌన్..
# సెన్సెక్స్ 250 పాయింట్లు పతనం



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 30:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఇయ్యాల మంగళవారం నష్టాలతో ముగిశాయి. ఐటీ కంపెనీల షేర్లలో అమ్మకాల ఒత్తిడి పెరగడం, అమెరికా-ఇరాన్ చర్చల ఫలితంపై పెట్టుబడిదారులు అప్రమత్తంగా వ్యవహరించడం మార్కెట్లపై ప్రభావం చూపింది.రోజంతా హెచ్చుతగ్గుల మధ్య సాగిన ట్రేడింగ్‌లో నిఫ్టీ 80.50 పాయింట్లు కోల్పోయి 23,865.75 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 249.70 పాయింట్లు పడిపోయి 76,478.67 వద్ద స్థిరపడింది.మార్కెట్ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం.. నిఫ్టీకి ప్రస్తుతం 24,000 స్థాయి ప్రధాన నిరోధంగా మారింది. ఈ స్థాయిని దాటితే మళ్లీ కొనుగోళ్ల జోరు పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. మరోవైపు 23,800 స్థాయి కీలక మద్దతుగా ఉందని, ఆ స్థాయి కంటే దిగువకు వెళితే మరింత ఒత్తిడి కనిపించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

సెన్సెక్స్‌లో మారుతి సుజుకి, టైటాన్, బజాజ్ ఫైనాన్స్, ఎటర్నల్, అదానీ పోర్ట్స్ షేర్లు లాభాల్లో స్థిరపడ్డాయి. మరోవైపు ఇన్ఫోసిస్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు నష్టపోయాయి.

# తెలంగాణ పారిశ్రామిక చరిత్రలో 2025 జూన్ 30వ తేదీ ఒక చీకటి రోజు: హరీశ్ రావు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 30:** తెలంగాణ పారిశ్రామిక చరిత్రలో 2025 జూన్ 30వ తేదీ ఒక చీకటి రోజు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారం సిగాచి పరిశ్రమలో కూలి కోసం



వలస వచ్చిన 54 మంది పేద కార్మికులు సజీవదహనమైన ఘోర ఘటనకు ఏడాది పూర్తయిన సందర్భంగా ఆయన స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ నియంత్రణ, పర్యవేక్షణ వైఫల్యం, సిగాచి యాజమాన్య నిర్లక్ష్యం కారణంగా అమాయకులు ప్రాణాలు కోల్పోయారని విమర్శించారు. ఘటన జరిగిన రోజున హైదరాబాద్ జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో ఉన్నా 20 కి.మీ దూరంలోని ఘటన స్థలానికి సీఎం రేవంత్ రాకపోవడం, బాధిత కుటుంబాల కన్నీళ్లు తుడవకపోవడం హృదయవిదారకమన్నారు. విమర్శలు రావడంతో మరుసటి రోజు వచ్చారని విమర్శించారు.


రేవంత్ రెడ్డి మృతదేహాల సాక్షిగా ప్రతి కుటుంబానికి రూ.1 కోటి ఇస్తానని ప్రకటించినా, ప్రభుత్వం తరపున కేవలం రూ.1 లక్ష మాత్రమే ఇచ్చింది. కార్మికుల పీఎఫ్, ఈఎస్ఐ, లైఫ్ ఇన్సూరెన్స్, వైద్య ఖర్చులను కూడా పరిహారంలో చేర్చి మోసం చేశారని ఆరోపించారు. డెత్ సర్టిఫికెట్ల కోసం నెలల తరబడి ఆఫీసుల చుట్టూ తిప్పడం, ఉద్యోగాలు ఇవ్వకపోవడం, క్షతగాత్రులకు సహాయం చేయకపోవడం దుర్మార్గమన్నారు.

## భారత సైన్యానికి కొత్త బాస్.. 31వ ఆర్మీ చీఫ్‌గా
# బాధ్యతలు స్వీకరించిన జనరల్ ధీరజ్ సేథ్!



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 30:** భారత సైన్యానికి కొత్త బాస్‌గా జనరల్ ధీరజ్ సేథ్ అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఆర్మీ చీఫ్‌గా సేవలందించిన జనరల్ ఉపేంద్ర ద్వివేది పదవీ విరమణ చేయడంతో, ఆయన స్థానంలో 31వ ఆర్మీ చీఫ్‌గా జనరల్ ధీరజ్ సేథ్ బాధ్యతలు చేపట్టారు. ఈ అత్యున్నత బాధ్యతలను స్వీకరించడానికి ముందు ఆయన దేశానికి వైస్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా సేవలందించారు. జనరల్ ధీరజ్ సేథ్ నియామకంతో భారత సైన్యంలో ఒక అరుదైన రికార్డ్ నమోదైంది. 1997 తర్వాత ఆర్మర్డ్ కోర్ (టాంక్ రెజిమెంట్) విభాగం నుంచి భారత సైన్యాన్ని నడిపించే అత్యున్నత బాధ్యతను దక్కించుకున్న మొదటి అధికారి ఆయనే కావడం విశేషం. 1986 డిసెంబర్‌లో '2వ లాన్సర్స్' రెజిమెంట్‌లో కమిషన్డ్ ఆఫీసర్‌గా కెరీర్ ప్రారంభించిన జనరల్ ధీరజ్ సేథ్‌కు దాదాపు నాలుగు దశాబ్దాల సుదీర్ఘ మిలిటరీ అనుభవం ఉంది. తన కెరీర్‌లో పాకిస్తాన్ సరిహద్దులతో ముడిపడి ఉన్న అత్యంత వ్యూహాత్మకమైన 'సదరన్ కమాండ్', 'సౌత్ వెస్ట్రన్ కమాండ్' రెండింటికీ ఆర్మీ కమాండర్‌గా వ్యవహరించిన అరుదైన ఘనత ఆయన సొంతం.

## కొత్త సీఎస్ వచ్చేశారు..
# బాధ్యతలు స్వీకరించిన సంజయ్ జాజు



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 30:** రాష్ట్ర ప్రభుత్వ కొత్త ప్రధాన కార్యదర్శిగా సంజయ్ జాజు బాధ్యతలు స్వీకరించారు. సీఎస్‌గా బాధ్యతలు చేపట్టే ముందు సంజయ్ జాజు ఎంసీఆర్‌హెచ్ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అక్కడి నుంచి రామకృష్ణారావుతో కలిసి నేరుగా సచివాలయానికి వచ్చి బాధ్యతలు స్వీకరించారు. కొత్త సీఎస్‌కు పలువురు ఐఏఎస్, ఐపీఎస్, వివిధ శాఖల అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.మధ్యప్రదేశ్‌కు చెందిన తెలంగాణ కేడర్ ఐఏఎస్ అధికారి సంజయ్ జాజు, 2029 ఫిబ్రవరి వరకు సర్వీసులో ఉండనున్నారు. సంజయ్ జాజు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో, కేంద్ర సర్వీసుల్లో కీలక బాధ్యతల్లో పని చేశారు. క్షేత్రస్థాయి పోస్టులు మరోవైపు రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాలనాపరమైన ఉన్నత హోదాల్లో చేసిన అనుభవం ఉంది. ముఖ్యంగా ఈ గవర్నెన్స్, పరిపాలనలో డిజిటల్ వినియోగంపై సంజయ్ జాజుకు పట్టు ఉంది.



# ఎల్లుండి 2న తెలంగాణ కేబినెట్ అత్యవసర భేటీ

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 30:** తెలంగాణ రాష్ట్ర మంత్రిమండలి (కేబినెట్) అత్యవసర సమావేశం ఫిక్స్ అయింది. జూలై 2వ తేదీన (గురువారం) మధ్యాహ్నం 3:00 గంటలకు ముఖ్యమంత్రి అధ్యక్షతన ఈ కీలక భేటీ నిర్వహించనున్నారు. హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయం 6వ అంతస్తులో గల కేబినెట్ సమావేశ మందిరంలో ఈ 34వ మంత్రిమండలి సమావేశం జరగనుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మంగళవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.కేబినెట్ భేటీ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని శాఖలు అజెండా రూపకల్పనపై కసరత్తు ముమ్మరం చేశాయి. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శులు, మరియు వివిధ శాఖల కార్యదర్శులు తమ తమ శాఖలకు సంబంధించిన అజెండా అంశాలను సర్క్యులేషన్ ద్వారా ఆమోదించి, వాటిని తెలుగు అనువాదంతో సహా సాధారణ పరిపాలన (కేబినెట్) శాఖకు సమర్పించాల్సి ఉంటుంది. ఈ నివేదికలను రేపు అనగా జూలై 1వ తేదీ మధ్యాహ్నం 1:00 గంటల కల్లా ఖచ్చితంగా పంపాలని సీఎస్ ఆదేశించారు. ఒకవేళ ఏ శాఖలోనైనా అజెండా అంశాలు లేనట్లయితే.. 'నిల్' రిపోర్టును కూడా నిర్ణీత సమయానికి అందించాలని స్పష్టం చేశారు.

# కేంద్ర కార్యదర్శులతో ప్రధాని మోదీ హై-లెవెల్ మీటింగ్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 30:** ప్రధాని నరేంద్ర మోదీ ఈ రోజు సాయంత్రం కేంద్ర కార్యదర్శులతో హై-లెవెల్ మీటింగ్ నిర్వహించారు. న్యూఢిల్లీలో ఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. సీషెల్స్ అధికారిక పర్యటన ముగించుకుని స్వదేశానికి తిరిగొచ్చిన ప్రధాని, దేశ బ్యూరోక్రసీతో నిర్వహించిన రెండవ అతిపెద్ద సమగ్ర సమీక్ష ఇదే కావడం గమనార్హం. ఈ హై-లెవెల్ మీటింగ్‌లో ప్రధానంగా దేశంలో వ్యాపార అనుకూల వాతావరణాన్ని మరింత మెరుగుపరచడం, ప్రజల జీవన ప్రమాణాలను సులభతరం చేయడం, 'వికసిత్ భారత్ - 2047' దిశగా పరిపాలనా సంస్కరణలను వేగవంతం చేయడంపై సుదీర్ఘంగా చర్చించారు. .ఈ కీలక సమావేశంలో కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన "52 వారాల్లో 52 సంస్కరణలు" కార్యక్రమ పురోగతిని ప్రధాని మోదీ శాఖల వారీగా సమీక్షించారు.



## నిప్పు లేదు.. సిలిండర్ పేలలేదు..
# కానీ కిచెన్‌లో భారీ పేలుడు! భయాందోళనలో జనం!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 30:**

హైదరాబాద్ మహానగరం సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాపూనగర్‌లో చోటుచేసుకున్న ఒక మిస్టరీ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి దేవేందర్ తన భార్య, కుమారుడితో కలిసి గత 24 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న ఇంట్లో ఈ వింత ప్రమాదం సంభవించింది. దీంతో సంఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టరు.



ఇంటి వంటగది ప్రాంతంలో ఒక్కసారిగా వినబడిన భారీ శబ్దానికి ఇల్లు తీవ్రంగా ధ్వంసమైంది. పేలుడు ధాటికి ఇంటి గోడలు పగులిచ్చాయి, తలుపులు, కిటికీల అద్దాలు పూర్తిగా ముక్కలయ్యాయి. ప్రమాద సమయంలో కుటుంబ సభ్యులంతా ఇంట్లోనే ఉన్నప్పటికీ, అదృష్టవశాత్తూ ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఘటనాస్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.సాధారణంగా ఇలాంటి ప్రమాదాలు గ్యాస్ సిలిండర్ లేదా ఫ్రిజ్ పేలడం వల్ల జరుగుతుంటాయి.

కానీ, ఈ ఘటన తర్వాత ఇంట్లోని గ్యాస్ స్టౌ, మూడు గ్యాస్ సిలిండర్లు, ఫ్రిజ్, గీజర్, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను పరిశీలించగా అవన్నీ సురక్షితంగానే ఉన్నాయి. కనీసం ఇంట్లో అగ్నిప్రమాదం జరిగిన ఆనవాళ్లు మంటలు, మసి కూడా లేకపోవడం అధికారులను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.సమాచారం అందుకున్న వెంటనే సరూర్‌నగర్ పోలీసులు, హైడ్రా సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. అసలు ఆ భారీ శబ్దానికి, ఇంటి ధ్వంసానికి గల కారణమేంటన్నది ఇంకా ప్రశ్నార్థకంగానే ఉంది.



# ఎయిర్‌టెల్‌కు రెండో హెడ్ క్వార్టర్‌గా హైదరాబాద్..
## సీఎంతో భేటీలో సునీల్ మిట్టల్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 30:**

హైదరాబాద్‌లో ఎయిర్‌టెల్ డిజిటల్, క్లౌడ్, సైబర్ సెక్యూరిటీ, ఏఐ కార్యకలాపాలపైన దృష్టి పెట్టాలని ప్రముఖ పారిశ్రామిక వేత్త, భారతీ ఎంటర్‌ప్రైజెస్ ఛైర్మన్ సునీల్ భారతి మిట్టల్?కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఇవాళ ఎంసీఆర్ హెచ్ఆర్?డీ బోధీ పెవిలియన్‌లో సునీల్ భారతి మిట్టల్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తెలంగాణలో చేపట్టిన అనేక కార్యక్రమాలు, సంస్కరణలను వివరిస్తూ పెట్టుబడులకు గమ్యస్థానంగా మారిన అంశాలను ప్రస్తావించారు. ప్రత్యేకంగా విద్యా రంగంలో తీసుకొస్తున్న సంస్కరణలు, ప్రభుత్వ పాఠశాలలను ప్రక్షాళన చేస్తున్న తీరును వివరించారు. పారిశ్రామిక రంగ అవసరాలకు అనుగుణంగా యువతలో నైపుణ్యాలను పెంపొందించడానికి ప్రత్యేకంగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు, ఐటీఐలను అధునాతన సాంకేతిక విధానాలతో ఏటీసీలుగా మార్చిన విషయాలను తెలిపారు. ఇదే కోవలో పాలిటెక్నిక్ కాలేజీల అధునికీకరణ గురించి చెప్పారు.

# అమర్‌నాథ్ యాత్రకు ఉగ్రముప్పు.. కేంద్రం హై అలర్ట్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 30:** జులై 3న ప్రారంభం కానున్న అమర్‌నాథ్ యాత్ర నేపథ్యంలో భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేశారు. యాత్రను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు దాడులకు ప్రయత్నించే



అవకాశం ఉందని భారత నిఘా సంస్థలు అప్రమత్తం చేసినట్లు సమాచారం. దీంతో యాత్ర మార్గమంతా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. నిఘా వర్గాల సమాచారం ప్రకారం.. పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తున్‌ఖ్వా, బలూచిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) ప్రాంతాల్లో కల్లోల పరిస్థితులు నెలకొన్నాయి. వాటి నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు పాక్ గూఢచార సంస్థ ఐఎస్ఐ భారత్‌లో అలజడి సృష్టించే ప్రయత్నాలు చేయవచ్చని అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా అమర్‌నాథ్ యాత్రను లక్ష్యంగా చేసుకునే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ఈ హెచ్చరికల నేపథ్యంలో యాత్ర మార్గంలో భారీగా పోలీసు, భద్రతా బలగాలను మోహరించారు. ఉగ్రవాద వ్యతిరేక నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేశారు. అత్యాధునిక కృత్రిమ మేధ ఆధారిత కెమెరాలు, డిజిటల్ స్కానింగ్ వ్యవస్థలను కూడా ఏర్పాటు చేశారు. యాత్రికుల భద్రతకు ఎలాంటి లోటు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు.

# సింధూ జలాలపై పాక్ మంత్రి గప్పాలు..
## చేతులు నరికేస్తాం'అంటూ బీరాలు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 30:**


పాకిస్తాన్ వాతావరణ మార్పుల శాఖ మంత్రి ముసాదిక్ మాలిక్ సింధూ నదీ జలాల ఒప్పందం వివాదంపై భారత్‌ను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇస్లామాబాద్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భారత్ తమ జల హక్కులను కాలరాస్తోందని ఆరోపించారు. "పొరుగు దేశ ప్రధాని నరేంద్ర మోదీ చేతిలో ఒక నల్లా ఉంది.. ఆయన పాకిస్తాన్‌కు చుక్క నీరు కూడా వెళ్లకుండా ఆపేస్తామంటున్నారు. ఒకవేళ ఎవరైనా మా నీటిపై చేయి వేయాలని చూస్తే, ఆ చేతులను నరికేస్తాం" అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు



చేశారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్ ఈ 1960 నాటి ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేయడంపై పాక్ మంత్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# దేశంలో 78 శాతానికి చేరిన రుతుపవనాల లోటు
## - వారం రోజులు భారీ వర్షాలు: ఐఎండీ

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 30:** దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నప్పటికీ అనుకున్న స్థాయిలో అవి విస్తరించలేదని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. దేశంలోని 78శాతం భౌగోళిక ప్రాంతంలో రుతుపవనాల లోటు ఉందని, ఆయా ప్రాంతాల్లో ఇంకా సాధారణం కంటే తక్కువ వర్షపాతమే నమోదైనట్లు పేర్కొంది. ఈ లోటును ఐఎండీ రెండు వర్గాలుగా వర్గీకరించింది. అందులో 64 శాతం సాధారణ లోటు కేటగిరీలో ఉండగా, మరో 14 శాతం భారీ లోటుగా స్పష్టం చేసింది. ఇదే పరిస్థితి జూలై వరకు కొనసాగితే ఖరీఫ్ సాగు, జలాశయాల మట్టాలు, నీటి లభ్యతపై ఆందోళన వ్యక్తం చేసింది.




వర్షపాతం లోటు ఉన్నప్పటికీ, నైరుతి రుతుపవనాలు మరింత చురుగ్గానే కదులుతున్నాయని ఐఎండీ తెలిపింది. రాబోయే వారంలో పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు, ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. అక్కడక్కడా గాలి వేగం గంటకు 70 కిలోమీటర్ల వరకు చేరవచ్చని చెప్పింది. జులై 6 వరకు పలు రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. రాబోయే కొద్ది రోజుల్లో గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, బిహార్, ఉత్తర్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కశ్మీర్, లద్దాఖ్, ఆగ్నేయ రాజస్థాన్‌లోని మిగిలిన ప్రాంతాల్లోకి రుతుపవనాలు ప్రవేశించడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని పేర్కొంది.

# సీఎం విజయ్ కీలక నిర్ణయం.. తమిళనాడులో ఇక అన్నీ ఏసీ బస్సులే

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 30:**

తమిళనాడులో ఇకపై ప్రభుత్వం కొనుగోలు చేసే కొత్త బస్సులన్నీ ఎయిర్ కండిషనింగ్ సౌకర్యంతోనే ఉండనున్నాయి. ఈ మేరకు ముఖ్యమంత్రి విజయ్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి విజయ్ తమిళన్ పార్థిబన్ తెలిపారు.ప్రజలు సౌకర్యంగా ప్రయాణించేలా ప్రజారవాణా వ్యవస్థను ఆధునికీకరించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని పార్థిబన్ తెలిపారు. రాష్ట్రంలోని మారుమూల గ్రామాలకు కూడా బస్సు సౌకర్యం చేరాలన్నది సీఎం లక్ష్యమని చెప్పారు. ప్రతి కొత్త బస్సులో ప్రయాణికులకు అవసరమైన సౌకర్యాలు ఉండాలని, ఎవరికీ ఇబ్బంది లేకుండా ప్రయాణించే అవకాశం కల్పించాలని సూచించినట్లు వెల్లడించారు. ఇటీవల విజయ్ ప్రభుత్వ బస్సులో ప్రయాణించిన విషయం తెలిసిందే.ఇటీవలే ముఖ్యమంత్రి విజయ్ 300 కొత్త ప్రభుత్వ బస్సులను ప్రారంభించారు. రూ.127.21 కోట్ల వ్యయంతో వీటిని కొనుగోలు చేశారు. ఇందులో 164 డీజిల్ బస్సులు, 136 బీఎస్-




6 ప్రమాణాలకు అనుగుణంగా తయారైన సీఎన్‌జీ బస్సులు ఉన్నాయి.

# పాకిస్థాన్‌లో హై అలర్ట్..
## ఇమ్రాన్ ఖాన్ ఉన్న జైలు నుంచి 14 మంది ఖైదీలు పరార్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 30:**

పాకిస్థాన్‌లో అత్యంత పటిష్టమైన భద్రత ఉండే జైళ్లలో ఒకటైన 'అదియాలా సెంట్రల్ జైలు'మరోసారి అంతర్జాతీయంగా వార్తల్లో నిలిచింది. పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్ గత కొన్ని నెలలుగా ఇదే జైల్లో ఖైదీగా ఉన్న సంగతి తెలిసిందే. అయితే, ఈసారి ఇమ్రాన్ ఖాన్ వల్ల కాకుండా, జైలు భద్రతా వ్యవస్థలోని తీవ్ర లోపాల కారణంగా ఈ జైలు వార్తల్లోకెక్కింది. కోర్టు విచారణ ముగించుకుని తిరిగి జైలుకు వస్తున్న క్రమంలో ఏకంగా 14 మంది ఖైదీలు పోలీసుల నుంచి తప్పించుకుని పారిపోవడం తీవ్ర



కలకలం రేపింది. ఈ ఘటనతో రావల్పిండి, ఇస్లామాబాద్ పరిసర ప్రాంతాల్లో అధికారులు హై అలర్ట్ ప్రకటించారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/


# వ్యూస్ పిచ్చి ముదిరింది.. కూతురితోని తండ్రి చిల్లర వేషాలు!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 30:** ఇంటర్నెట్ జెమానల లైకులు, వ్యూస్ కోసం జనాలు పైసల పిచ్చోళ్ల లెక్క తయారవుతోంది. ఫాలోవర్లు పెరగాలని కన్న బంధాలను, సాంకేతికతను నడిరోడ్డు మీద బజారు కీడుస్తున్నారు. తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌ల ఒక ఫ్యామిలీ చేస్తున్న పాడుపనులు చూసి నెటిజన్లు ఉమ్మేస్తున్నారు.ఒక అకౌంట్ల మొగుడు, పెండ్లాం, కూతురు కలిసి ఇన్‌స్టాగ్రామ్ నడుపుతున్నారు. సమాజం తలదించుకునేలా అందులో అసభ్యకరమైన వీడియోలు పెడుతున్నారు. దీన్ని చూడటానికి మళ్లీ 86 వేల మంది ఫాలోవర్లు కూడా ఉన్నారు. మొదట ఆకౌంట్ల తల్లి, కొడుకు కలిసి అసహ్యంగా రీల్స్ చేసేటోళ్లు. జనాలు తిట్టుకుంటున్నా వినకుండా.. ఇప్పుడు తండ్రి, కూతురు కలిసి వికృత చేష్టలు మొదలుపెట్టారు.యవ్వనంలో ఉన్న కూతురిని తండ్రి ముద్దులు పెట్టుకుంటూ, స్మూచ్‌లు చేస్తూ వీడియోలు తీసి సోషల్ మీడియాలో వదులుతున్నారు.కన్న కూతురిని దేవతలా చూసుకోవాల్సిన తండ్రే.. కేవలం వ్యూస్ కోసం పవిత్రమైన బంధాన్ని మట్టిపాలు చేస్తున్నాడని, ఇట్లాంటి వాళ్లను జైళ్లేసి కొట్టాలని నెటిజన్లు తీవ్రంగా మండిపడుతున్నారు.







## కైపెక్కించే చూపులతో ..మదిని దోచుకుంటున్న ప్రకృతి పావని

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 30:** ప్రకృతి పవని కెరీర్ ప్రారంభంలో కొన్ని చిన్న పాత్రలు పోషించినప్పటికీ, తన అద్భుత అభినయం వల్ల ఆమెకి ప్రధాన పాత్రలు దక్కాయి. ఆమె నటించిన కొన్ని సినిమాలు, వెబ్ సిరీస్‌లు ప్రేక్షకుల నుండి మంచి స్పందన పొందాయి. ప్రత్యేకంగా ఆమె చేసిన పాత్రలలో భావోద్వేగాలు అద్భుతంగా ఉండటం ఆమెను ప్రత్యేకతగా నిలబెట్టింది.ప్రకృతి పవని సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటూ తన అభిమానులతో సంబంధాలను కొనసాగిస్తోంది. ఫిట్‌నెస్‌పై ఆమెకు ఉన్న అభిరుచి కూడా చాలామందిని ఆకట్టుకుంటోంది. సినిమా ప్రాజెక్టులతో పాటు బ్రాండ్స్ ప్రమోషన్స్‌లో కూడా పాల్గొంటుంది.



## నడుమందాలతో చంపేస్తున్న బిగ్‌బాస్ బ్యూటీ..

### దివి క్యూట్ ఫోటోలు వైరల్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 30:** బిగ్‌బాస్ ఫేమ్, నటి దివి సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. నడుమందాలతో కుర్రకారుకు నిద్ర లేకుండా చేస్తోందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.



## మత్తెక్కించే అందాలతో.. మాయ చేస్తూ దీక్షా సింగ్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 30:** లేలేత అందాలతో పోరగాళ్ల గుండెల్లో సెగలు పుట్టిస్తోంది దీక్షా సింగ్. తొలుత మోడల్‌గా కెరీర్ ప్రారంభించిన ఈ బ్యూటీ తన అందచందాలతో అట్రాక్ట్ చేస్తుంది. సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్‌గా ఉంటున్న ఈ భామ తన ఫోటో షూట్ పిక్స్ ఎప్పటికప్పుడు షేర్ చేస్తుంది.



## హాట్ ఫొటోలతో.. కట్టిపడేస్తున్న త్రిదా చౌదరి.

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 30:** "సూర్య వర్సెస్ సూర్య" సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి పరిచయం అయి.. ఆ తర్వాత మనసుకు నచ్చింది అంటూ మరోసారి ప్రేక్షకుల ముందుకు వచ్చింది త్రిదా చౌదరి. . ప్రస్తుతం ఈ భామ బాలీవుడ్ చిత్రాలతో పాటు, హిందీ వెబ్ సిరీస్‌లతో కాలం గడుపుతోంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే త్రిదా.. గ్యాప్ దొరికినప్పుడల్ల హాట్ ఫొటోలను షేర్ చేస్తుంటారు.



## ఏమాత్రం స్లో కాని అనిల్ రావిపూడి..


# అప్పుడే ఆ పోర్షన్స్ పూర్తి

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 30:** టాలీవుడ్‌లో అత్యంత వేగంగా సినిమాలను పూర్తి చేసే దర్శకుల్లో అనిల్ రావిపూడి ఒకరు. ఆయన పని చేసే విధానం ఇతర దర్శకులతో పోలిస్తే భిన్నంగా ఉంటుంది. ఒక సినిమా పూర్తయ్యాకే తదుపరి హీరోలను ఫైనల్ చేసి, కథ, స్క్రీన్‌ప్లేను పూర్తిగా సిద్ధం చేసుకున్న తర్వాతే షూటింగ్‌ను ప్రారంభిస్తారు. దీంతో షూటింగ్ మొదలైన తర్వాత జెట్ స్పీడ్‌లో చిత్రీకరణ పూర్తవడం, పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా వేగంగా ముగియడం, సినిమా అనుకున్న సమయానికే విడుదల కావడం జరుగుతుంది. ఈ వేగవంతమైన ప్రణాళిక వల్ల నిర్మాతలపై ఆర్థిక భారం కూడా తగ్గుతుందని ఇండస్ట్రీలో అభిప్రాయాలు ఉన్నాయి. అందుకే అనిల్ రావిపూడి తన పనితీరుతో ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. ప్రస్తుతం ఆయన వెంకటేష్, కళ్యాణ్ రామ్ హీరోలుగా, కీర్తి సురేష్, కృతి శెట్టి హీరోయిన్లుగా ఓ భారీ మల్టీస్టారర్ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైనప్పటికీ, ఇప్పటికే ఒక పాటతో పాటు కొన్ని కీలక సన్నివేశాల చిత్రీకరణ పూర్తైనట్లు సమాచారం. ప్రత్యేకంగా రూపొందించిన సెట్‌లో ఈ షెడ్యూల్‌ను పూర్తి చేసినట్లు తెలుస్తోంది.

## బెడ్ రూంలో లవర్‌తో కనిపించిన భార్య..

# నిలదీసిన భర్తకు ట్విస్ట్ .!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 30:** ఉత్తరప్రదేశ్‌లోని బరేలీ జిల్లాలో ఒక దిగ్భ్రాంతికరమైన, వెన్నులో వణుకు పుట్టించే సంఘటన వెలుగులోకి వచ్చింది. కార్డ్‌బోర్డ్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ఒక యువకుడు, తన భార్య --ఆమె ప్రియుడు తనపై ప్రాణాంతక దాడి చేశారని ఆరోపించాడు. తన భార్యను ఆమె ప్రియుడితో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నప్పుడు, వారు దారుణంగా కొట్టి, వేడి నూనె పోయడంతో అతని కాలు తీవ్రంగా కాలిపోయింది. అయితే భర్తే తనపై దాడికి పాల్పడ్డాడని భార్య ఎదురు ఫిర్యాదు చేసింది. భార్యాభర్తల మధ్య జరిగిన ఘర్షణ ఇప్పుడు స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. బకానియా గ్రామానికి చెందిన బాధితుడు సిబిగంజ్‌లో ఉంటూ కార్డ్‌బోర్డ్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్నాడు. తన భార్యకు బిథ్రి ప్రాంతానికి చెందిన మరో వ్యక్తితో వివాహేతర సంబంధం



ఉందని, వారిద్దరూ నిరంతరం ఫోన్లు, సోషల్ మీడియా రీల్స్ ద్వారా టచ్‌లో ఉండేవారని అతను ఆరోపించాడు. ఒకరోజు ఫ్యాక్టరీ నుంచి గదికి వచ్చిన భర్తకు, భార్య తన ప్రియుడితో కలిసి పడకగదిలో కనిపించింది. దీనిని అతను నిలదీయడంతో వివాదం మొదలైంది. భార్య, ఆమె ప్రియుడు కలిసి తనను దారుణంగా కొట్టి, గొంతు నులిమి చంపడానికి ప్రయత్నించారని, అంతటితో ఆగక వంటగదిలోని మరుగుతున్న నూనెను తెచ్చి తన కాలిపై పోశారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.

తీవ్ర గాయాలపాలైన బాధితుడు ప్రాణాలు దక్కించుకుని స్వగ్రామానికి చేరుకున్నాడు. న్యాయం కోసం షాహి, సిబిగంజ్ పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగినా పోలీసులు సరైన విచారణ జరపకుండా కాలయాపన చేశారని బాధితుడు ఆరోపించాడు.

# హిట్ కోసం కొత్త ప్లాన్...

### మల్టీ స్టారర్ మూవీకి రెడీ అవుతున్న రవితేజ!



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 30:** మాస్ మహారాజా రవితేజ సినిమా వస్తోందంటే థియేటర్లలో ఎంటర్‌టైన్‌మెంట్‌కు ఫుల్ గ్యారెంటీ. అయితే కొన్నాళ్లుగా సరైన హిట్ లేక సతమతమవుతున్న రవితేజ, ఈసారి ఎలాగైనా గట్టి కంబ్యాక్ ఇవ్వాలని ప్లాన్ చేస్తున్నారు. ఇందులో భాగంగానే ఒక క్రేజీ మల్టీస్టారర్ ప్రాజెక్ట్‌కు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. టాలెంటెడ్ యంగ్ హీరో శ్రీవిష్ణుతో కలిసి రవితేజ ఈ సినిమాలో స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నారు. ఈ ఇద్దరి కాంబినేషన్ మూవీ టాలీవుడ్‌లో కొత్త ఆసక్తిని రేకెత్తిస్తోంది. క్లాసిక్ సినిమా లెగసీని కాపాడుతున్న సూపర్ స్టార్! హిట్ కోసం రవితేజ గట్టి ప్రయత్నాలు: 'వాల్తేరు వీరయ్య' సినిమా తర్వాత రవితేజ చేసిన అన్ని సినిమాలు బాక్సాఫీస్ దగ్గర ఆశించిన స్థాయిలో ఆడలేదు. ఒకదాని తర్వాత ఒకటి సినిమాలు వస్తున్నా, ఫ్యాన్స్‌కు పూర్తి సంతృప్తిని ఇవ్వలేకపోయాయి. ఇక ప్రస్తుతం రవితేజ నటిస్తున్న 'ఇరుముడి' సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, పాటలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ సినిమాతో రవితేజ మళ్లీ హిట్ ట్రాక్ ఎక్కుతారని ఫ్యాన్స్ గట్టిగా నమ్ముతున్నారు.

# అత్త అంటే ఇలా ఉండాలి.. కోడలి కోసం ఏం చేసిందంటే..!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 30:** సాధారణంగా సోషల్ మీడియాలో అత్తాకోడళ్ల గొడవలు, సీరియల్స్ రేంజ్ డ్రామాలే ఎక్కువగా కనిపిస్తుంటాయి. కానీ, వీరిద్దరి మధ్య ఉండే పవిత్రమైన ప్రేమానురాగాలను చాటిచెప్పే ఒక అందమైన వీడియో ప్రస్తుతం ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. బెంగళూరులో ఉంటున్న తన కోడలి కోసం బీహార్‌కు చెందిన ఒక అత్తగారు చేసిన పని నెటిజన్ల హృదయాలను గెలుచుకుంటోంది. బెంగళూరులో నివసిస్తున్న శ్రేయ అనే మహిళ, తనకు 'మాల్దా' రకం మామిడిపండ్లంటే చాలా ఇష్టమని బీహార్‌లో ఉన్న తన అత్తగారితో ఫోన్లో సరదాగా చెప్పింది. కోడలి నోటి నుంచి ఆ మాట




రావడమే ఆలస్యం.. ఆ అత్తగారు ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఏకంగా ఒక పెద్ద సూట్‌కేస్ నిండా నోరూరించే మాల్దా మామిడిపండ్లను ఎంతో జాగ్రత్తగా సర్దారు. ఆ సమయంలో ఆమె ఎంతో ప్రేమగా "మేరీ బహూ ఖాయేగీ" అని అనడం అందరినీ ఫిదా చేస్తోంది. ఆ మాటకు అర్థం... నా కోడలు తింటుంది అని. ఆ తర్వాత బెంగళూరులో ఆ సూట్‌కేస్ అందుకున్న కోడలు శ్రేయ.. లోపల ఉన్న మామిడిపండ్లను చూసి ఆనందంతో మురిసిపోయింది. పశ్చిమ బెంగాల్, బీహార్ ప్రాంతాల్లో పండే ఈ ప్రత్యేకమైన 'మాల్దా' మామిడిపండ్లు చాలా తీయగా ఉంటాయి. అంత దూరం ప్రయాణంలో పండ్లు పాడైపోకుండా అత్తగారు ప్యాక్ చేసిన తీరు అద్భుతం. ఈ వీడియోపై నెటిజన్లు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. "అత్తాకోడళ్ల బంధానికి ఇదొక బెస్ట్ ఎగ్జాంపుల్" అంటూ క్రేజీ కామెంట్స్ పెడుతున్నారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది....


ON BEHALFOF RRR MEDIA PRIVATE LIMITED. 2-3-603/49A, PATELNAGAR, AMBERPET, HYDERABAD.TELNGANA 500013..
EDITOR:RAMAN RAJU RATHNA.RNI NO:TG/2024/1093, Email:ramannews9@gmail.com Phone:9949152838,7013794396